క్లుప్తంగా

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి

దుండిగల్: ఆగస్టు 5లోపు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మాధవరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. 18నుంచి 59సంవత్సరాల లోపు ఉన్న రైతులు, 2023 జూన్ 18 లోపు వరకు ధరణి డేటా ప్రకారం కొత్తగా భూమి పాసు బుక్కులు పొంది ఉండాలని, అర్హులైన కొత్త రైతులు వెంటనే భూమి పాసు బుక్కులు, ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్‌లను అందజేయాలని కోరారు. వివరాలకు మండల వ్యవసాయ అధికారి 7288894684లో సంప్రదించవచ్చు.

పాడి రైతులకు అండగా ఉంటాం



బాధితుడికి చెక్కు అందజేస్తున్న కౌన్సిలర్లు..

దుండిగల్: పాడి రైతులకు అండగా ఉంటామని దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్లు అభయ హస్తం ఇచ్చారు. ఇటీవల దుండిగల్ గ్రామానికి చెందిన పిట్ల శంకర్ కు చెందిన గేదెలు ఇటీవల మృతి చెందిన సంఘటన విషయం తెలిసిందే. కాగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆదేశాల మేరకు కౌన్సిలర్లు ఆర్థిక సహాయం ప్రకటించారు. రూ.లక్ష చెక్కును బాధితుడికి శనివారం శంభీపూర్‌లోని పార్టీ కార్యాలయంలో అందజేశారు. కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, జక్కుల కృష్ణ యాదవ్, గోపాల్ రెడ్డి, ఆనంద్, భరత్, నేతలు వెంకటేష్, మల్లేష్ ముదిరాజ్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, ప్రేమ్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

కుత్బుల్లాపూర్: బంగారు తెలంగాణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంతరెడ్డి అన్నారు. శనివారం సూరారం కృష్ణనగర్‌కు చెందిన జిల్లా ఓబీసీ మోర్చా ఎగ్జిక్యూటీవ్ మెంబర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారిని హన్మంతరెడ్డి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పేదలకు ఇందిరమ్మ గృహాలకు రూ.5 లక్షలు, రూ.500 లకే గ్యాస్ సిలీండర్‌లను అందిస్తామన్నారు. మోహన్ రెడ్డి, అబ్బాస్, లక్ష్మణ్‌ముదిరాజ్, భాను ప్రసాద్ తదితరులు పార్టీలో చేరారు.

బురదలో కూరుకుపోయిన భారీ వాహనం

సుభాష్‌నగర్: కొంపల్లి - బహదూర్‌పల్లి ప్రదాన రహదారిలోని దులపల్లి బ్రిడ్జి వద్ద శనివారం ఓ భారీ వాహనం బురదలో కూరుకపోయింది. కల్వర్ట్ బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో తాత్కలికంగా ఏర్పాటు చేసిన రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు బురదమయంగా మారడంతో వాహనం కూరుకుపోయింది. దీంతో కొద్దిసేపు ట్రాఫిక్ జామై వాహన రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్రేన్ సహాయంతో బురదలో కూరుకుపోయిన లారీని బయటకు తీసి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

అభివృద్ధి విషయంలో వెనుకడుగు వేయం



మేయర్ నీలారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న కార్పోరేటర్ వెంకటరామయ్య

నిజాంపేట్: అభివృద్ధి పనుల విషయంలో ఎన్ని నిధులు ఖర్చయినా వెనకడుగు వేసేది లేదని నిజాంపేట్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలా రెడ్డి అన్నారు. శనివారం నిజాంపేట్ 3వ డివిజన్ కార్పొరేటర్ వెంకటరామయ్య మేయర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో డ్రైనేజీ సమస్యతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, భూగర్భ డ్రైనేజీ లైన్‌ను మంజూరు చేయాలని విన్నవించగా మేయర్ సానుకూలంగా స్పందించారు. ప్రతి డివిజన్‌లో మౌలిక వసతులు మెరుగు పరిచేందుకు కృషి చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

త్యాగాలకు ప్రతీక మొహర్రం

కూకట్‌పల్లి: మొహర్రం సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలోని రాజీవ్‌గాంధీనగర్, సంగీత్‌నగర్‌లలో పీర్ల ఆలం వద్ద శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంగళరావు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగాలకు ప్రతీక మొహర్రం పండుగ అని తెలిపారు. కార్యక్రమంలో ఎండీ ఖాదర్, రుకుమొద్దిన్, బాబుబాయ్ పాల్గొన్నారు.



దూలపల్లిలో ఫాక్స్‌సాగర్‌కు వెళ్లే నాలాలో చేపలు పడుతున్న స్థానికులు

ప్రజల భద్రతకు ప్రాధాన్యం

- సెక్టార్ల వారీగా ఎస్‌ఐలకు బాధ్యతలు
- సీఐ ప్రశాంత్ వెల్లడి



పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్, (ఇన్‌సెర్ట్)లో ప్రశాంత్, సీఐ పేట్‌బషీరాబాద్

కుత్బుల్లాపూర్: ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని పేట్‌బషీరాబాద్ సీఐ ప్రశాంత్ అన్నారు.. పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిని ఐదు సెక్టార్లుగా విభజించి సంబంధిత ఎస్‌ఐలకు ఆయా సెక్టార్ల ఇంచార్జిలుగా బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు. స్థానికంగా శాంతి భద్రతల పరిరక్షణకు పెద్దపీట వేస్తూ, సెక్టార్లలో ఏ విధమైన శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా సదరు ఎస్‌ఐలు బాధ్యులుగా ఉంటారని, ప్రజలు నేరుగా సెక్టార్ల ఎస్‌ఐలను సంప్రదించవచ్చని సీఐ ప్రశాంత్ తెలిపారు.

పలు సెక్టార్లకు ఎస్‌ఐల కేటాయింపు

◆ సెక్టార్-1 ఇంచార్జిగా ఎస్‌ఐ వెంకటేశ్వర్లు (8712663242)..

సుచిత్ర సర్కిల్, వెంకన్న హిల్స్, బౌద్దనగర్, ప్రశాంత్‌నగర్, దుర్గా ఎస్టేట్స్, మాణిక్యనగర్, వెంకటేశ్వర కాలనీ, వెన్నలగడ్డ, రాఘేవేంద్ర కాలనీ, సంజీవయ్యనగర్, ఎంఎన్ రెడ్డినగర్, సాయిబాబానగర్, బ్యాంక్ కాలనీ, దత్తాత్రేయనగర్, పద్మానగర్ ఫేజ్-2, బాపునగర్, వసంత్ విహార్, వాజ్‌పేయినగర్, రామకృష్ణనగర్, శ్రీరామ్‌నగర్..

◆ సెక్టార్-2 ఇంచార్జిగా ఎస్‌ఐ సరిత (8712663241)..

భాగ్యలక్ష్మి కాలనీ, గోదావరి హోమ్స్, భైర్రాజు ఫౌండేషన్, గ్రీన్ పార్క్ అవెన్యూ, ఎన్‌సిఎల్ నార్త్, దండమూడి ఎన్‌క్లేవ్, రుక్మిణి ఎన్‌క్లేవ్, ఏరోనాటిక్స్ ఎన్‌క్లేవ్, జెకె నగర్, ఎన్‌సీఎల్ గోదావరి హోమ్స్, మహానగర్, శాటిలైట్ టౌన్‌షిప్ సొసైటీ, బీహెచ్ఇఎల్ హౌసింగ్ సొసైటీ, గణేష్‌నగర్, శ్వేత ఆర్యన్ హోమ్స్, జీడిమెట్ల గ్రామం, శ్రీకృష్ణనగర్, జయరామ్‌నగర్, సుభాష్‌నగర్, ప్రాగా టూల్స్ కాలనీ, ఆర్టీఏ కార్యాలయం, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ, ఫాక్స్‌సాగర్, సత్యం ఎన్‌క్లేవ్..

◆ సెక్టార్-3 ఇంచార్జిగా ఎస్‌ఐ రామ్‌నారాయణ్ (8712663246)..

ఉమామహేశ్వర నగర్, జయభేరి పార్క్, దూలపల్లి గ్రామం, ప్రుడెన్సియల్ బ్యాంక్ కాలనీ, శ్రీనివాసనగర్, గంగాస్థాన్ ఎన్‌క్లేవ్, దూలపల్లి వీకర్ సెక్షన్, దూలపల్లి ఇండస్ట్రియల్ ఏరియా, అశోకా-ఏలామైసన్, ఫారెస్ట్ అకాడమీ, నాగార్జున డ్రీమ్ లాండ్స్, సిటీ ప్లానెట్, రన్‌వే-9, బిగ్ బజార్, ప్రజయ్ అపార్ట్‌మెంట్స్, వెన్‌సాయి ప్రాజెక్ట్స్, దూలపల్లి జంక్షన్.

◆ సెక్టార్-4 ఇంచార్జిగా ప్రవీణ్‌కుమార్ (8712663350)..

గుండ్లపోచంపల్లి రైల్వేస్టేషన్, గుండ్లపోచంపల్లి గ్రామం, కేవీఆర్ రెడ్డి కాలనీ, మైసమ్మగూడ, దూలపల్లి జంక్షన్ నుండి మైసమ్మగూడ, మల్లారెడ్డి కాలేజెస్, శ్రీచైతన్య టెక్నో స్కూల్, కొంపల్లి గ్రామం, సెంట్రల్ పార్క్, అశ్విని కాలనీ, దేవేందర్ కాలనీ, నుజివీడు సీడ్స్, అపర్ణ పామ్ మిడోవ్స్, నైబర్‌హుడ్ కాలనీ, లక్ష్మినగర్ కాలనీ, అంథమ్ టౌన్‌షిప్స్, గుండ్లపోచంపల్లి సీడ్స్ కంపెనీల ప్రాంతం, గుండ్లపోచంపల్లి వేర్‌హౌస్, అపెరల్ ఎక్స్‌పోర్ట్ పార్కు, చర్మాస్, గుమ్మడి ఎన్‌క్లేవ్..

◆ సెక్టార్-5 ఇంచార్జిగా ఎస్‌ఐ ధర్మేష్ (8712568129)..

రామరాజునగర్, ప్రసూన ఎన్‌క్లేవ్, ఓం బుక్స్, స్ప్రింగ్ ఫీల్డ్ కాలనీ, మీనాక్షి ఎన్‌క్లేవ్, అంగడిపేట్ గ్రామం, కాంటన్ పార్క్, ఎన్‌సీఎల్ సౌత్, పేట్‌బషీరాబాద్, పోచమ్మగడ్డ, సాయికృపా అపార్ట్‌మెంట్స్, కొంపల్లి, కొంపల్లి రైల్వేట్రాక్ ఎన్‌హెచ్-44 నుండి సుచిత్ర, కొంపల్లి రైల్వే ట్రాక్ ఎడమ వైపు రోడ్డు వరకు, దేవరయాంజాల్ గ్రామం, ఈలిగాలగూడెం, సాయిగీత ఆశ్రమం, ఏపీబీసీఎల్ లిక్కర్ గోదాములు, జయదర్శిని కాలనీ, ఎన్‌హెచ్-44 ఎడమ వైపు నుండి కొంపల్లి బ్రిడ్జి, సాయిగీతా ఆశ్రమం..

◆ సీఐ ప్రశాంత్: 9490617229

◆ డిటెక్టివ్ సీఐ : 8465804261

◆ డిటెక్టివ్ ఎస్‌ఐ: 8712568132

అభివృద్ధి ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదే..



ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజును కలిసి సమస్యలు వివరిస్తున్న ప్రజలు

కుత్బుల్లాపూర్: అన్ని ప్రాంతాల అభివద్ధికి రాజీ పడే ప్రసక్తే లేదని, గడిచిన తొమ్మిది సంవత్సరాల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో కోట్లాది రూపాయలతో రోడ్లు, తాగునీరు, ప్రజలకు మౌలిక వసతులు కల్పించిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ శంబిపూర్ రాజు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల నుండి ప్రజలు శనివారం ఎమ్మెల్సీ రాజన్న కలిసి పలు సమస్యలు వెలుగులోకి తీసుకురాగా ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. నిజాంపేట్ కార్పొరేషన్, కొంపల్లి, దుండిగల్ మున్సిపాలిటీలలో ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని రాబోయే రోజుల్లో సైతం ఇదేతరాలో ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. గత పది రోజులుగా కురిసిన వర్షాలపై ఆయన పలువురు బిఆర్‌ఎస్ నాయకులతో మాట్లాడి ఆరా తీశారు. గ్రేటర్ పరిధిలోని కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిల్ కార్పొరేటర్లతో చర్చించారు. వర్షం వల్ల తీవ్రంగా నష్టపోయిన వాటి వివరాలను సేకరించి అధికారులకు అందజేయాలని తద్వారా వారికి ఎంతో కొంత ప్రభుత్వం నుంచి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు

- బాలనగర్ ట్రాఫిక్ ఏసీపీ ఎస్.శ్రీనివాసులు



కుత్బుల్లాపూర్: బాలనగర్ ట్రాఫిక్ ఏసీపీగా ఎస్.శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టారు.. ఈ సందర్భంగా శనివారం సాక్షి తో మాట్లాడుతూ ఒకవైపు రాష్ట నర్సాపూర్ రహదారి, మరోవైపు బాలనగర్ హైవే రెండు ప్రాంతాలకు అనుసంధానంగా ఉన్న బాలనగర్ జీడిమెట్ల పోలీస్ ట్రాఫిక్ స్టేషన్ పరిధిలో ఎటువంటి సమస్య లేకుండా చర్యలు చేపడతామని, వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని సూచించారు. ముఖ్యంగా ఆటోవాలా నుండి మూల మలుపుల వద్ద తీవ్ర సమస్యలు వస్తున్నాయని ఫిర్యాదులు చేస్తున్న విషయంపై దృష్టి సారిస్తామని, ఉషోదయ టవర్ చౌరస్తా, గాజుల రామారం గ్రామంలోని చౌరస్తా, సూరారం సబ్ రిజిస్టర్ చౌరస్తా, బహదూర్ పల్లి చౌరస్తా పైన పేర్కొన్న ప్రధాన చౌరస్తాల వద్ద ప్రతి నిత్యం ట్రాఫిక్ పోలీసులు ఉండేలా చూస్తామని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే మాత్రం ఊరుకునే సమస్య లేదని, ప్రతిరోజు ఎక్కడో ఒకచోట ఆకస్మికంగా తనిఖీలు చేయడమే పనిగా పెట్టుకుంటున్నామని, తాగి రోడ్లమీదకి వస్తే మాత్రం కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసులు, అడిషనల్ ట్రాఫిక్ డిసిపి వేణుగోపాల్ రెడ్డిలను ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు.

హష్ ఆయిల్ విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్



మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ శ్రీనివాసరావు, ఏసీపి గంగారాంలు

జీడిమెట్ల: నిషేధిత హష్ అయిల్‌ను గుట్టుచప్పుడు కాకుండా అమ్ముతున్న ఇద్దరిని బాలానగర్ ఎస్ఓటీ, జగద్గిరిగుట్ట పోలీసులు సంయుక్తంగా పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. శుక్రవారం షాపూర్‌నగర్‌లోని డీసీపీ కార్యాలయంలో బాలానగర్ డీసీపీ శ్రీనివాసరావు, ఏసీపీ గంగారంలు జగద్గిరిగుట్ట సీఐ క్రాంతికుమార్‌తో కలిసి నిందితుల వివరాలను వెల్లడించారు. చత్తీస్‌ఘడ్ రాష్టం సుక్మా జిల్లాకు చెందిన యుగంధర్‌రాయ్(30), మనోజ్(28)లు అదాయం సరిపోకపోవడంతో చత్తీస్‌ఘడ్ రాష్టం నుండి హైదరాబాద్ నగరానికి నిషేధిత గంజాయి అయిల్‌ను సరఫరా చేస్తున్నారు. నగరంలో ఉన్న ఒరిస్సా, బీహార్ రాష్ట్రాలకు చెందిన కూలీలకు వీరిద్దరు హష్ అయిల్‌ను సరఫరా చేస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. ఇద్దరి కదలికలపై సమాచారం అందుకున్న బాలానగర్ పోలీసులు దాడి చేసి ఇద్దరు నిందితులను గాజులరామారం డివిజన్ దేవేందర్‌నగర్ సర్కిల్‌లో అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.5లక్షల విలువ చేసే 1.7లీటర్ల గంజాయి అయిల్‌తో పాటు 152 చిన్న హష్ అయిల్ బాటిల్స్, రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మరిచారు



బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, నాయకులు

నిజాంపేట్: ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చడంలో బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు విఫలయ్యారని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. శనివారం బీజేపీ ఆధ్వర్యంలో ఎన్నికల హామీలను నెరవేర్చాలని కోరుతూ నిజాంపేట్ హనుమాన్ అలయం నుండి భవ్యాస్ ఆనంద్ ఆపార్ట్‌మెంట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే వివేకానంద్ ప్రగతినగర్ నుండి జెఎన్‌టీయు వరకు 100 ఫీట్ల రోడ్డు, ఫ్లైఓవర్, బాచుపల్లి చౌరస్తా నుండి నిజాంపేట్ వరకు రేడియల్ రోడ్డును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఎన్నికల అనంతరం ఆ మాటే మరిచారన్నారు. అదే విధంగా ప్రగతినగర్ అంబీర్ చెరువును శుద్ధి చేసి సుందరీకరిస్తామన్న మంత్రి కేటీఆర్ ఆ తరువాత ముఖం చాటేశారని ఎద్దేవా చేశారు. నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో రాష్ట మాజీ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

చింతల్: 11కేవీ ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాలు మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని సెంట్రల్ బ్రేక్ డౌన్ ఏడీఈ శ్రీనివాస్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. 11కేవీ ఫీడర్ రంగారెడ్డి నగర్‌లో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రశాంత్ నగర్ క్యాప్షన్ పరిధిలో, మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు శివాలయం పరిధిలోని ఐడీపీఎల్ ఎస్ఎస్, బాలనగర్ శివాలయం ప్రాంతాల్లో, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎస్ఐఎఫ్‌సిఓ పరిధిలోని ఎస్ఐఎఫ్‌సిఓ ప్రగతి ప్యాక్ తదితర ప్రాంతాలలో మరమత్మల నిర్వహణ కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్‌గా మర్రి లక్ష్మణ్ రెడ్డి



మర్రి లక్ష్మణ్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం..

దుండిగల్: తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట చైర్మన్ గా ఎంఎల్ఆర్‌ఐటీ విద్యా సంస్థల చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి ఎంపికయ్యారు.
ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్ మాట్లాడుతూ రాష్టంలో విద్యాభివృద్ధితో పాటు క్రీడలకు మొదటి నుంచి మంచి ప్రాధాన్యతనిస్తున్న మర్రి లక్ష్మారెడ్డిని రాష్ట సంఘ చైర్మన్ గా నియమించుకున్నామని, సైక్లింగ్, స్విమ్మింగ్, రన్నింగ్ తదితర వాటిల్లో జాతీయస్థాయిలో పాల్గొని అనేక విజయాలు సాధించారన్నారు. రాష్ట నూతన చైర్మన్ గా ఎన్నికైన మర్రి లక్ష్మణ రెడ్డి మాట్లాడుతూ యోగాసనా పోటీలను అన్ని జిల్లాకు విస్తరిస్తామన్నారు. తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట అధ్యక్షులు జి .శ్రీధర్ రావు, ఉపాధ్యక్షులు రామచంద్రం , జాయింట్ సెక్రెటరీ రాంరెడ్డి ,సతీష్ గోపాలకృష్ణ, రాజారెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

లో ఓల్టేజీ విద్యుత్‌తో స్థానికుల ఇబ్బంది

జీడిమెట్ల: విద్యుత్ లోవోల్టేజీ వలన గంపలబస్తీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుభాష్‌నగర్ డివిజన్ గంపలబస్తీలో గత రెండు రోజులుగా బస్తీలో విద్యుత్ లోవోల్టేజీతో సరఫరా జరుగుతుంది. దీంతో బస్తీలోని అన్ని ఇళ్లల్లో ఫ్యాన్‌లు, ఎలక్ట్రికల్ వస్తువులు పనిచేయడం లేదు. కొన్ని ఇళ్లల్లో ఇప్పటికే విద్యుత్ పరికరాలు కాలిపోయాయని బస్తీ ప్రజలు అరోపిస్తున్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై కాలనీవాసులు విద్యుత్ డీఈ, ఏఈ లకు పలుమార్లు పిర్యాదులు చేసినా వారు పట్టించుకోవడం లేదని స్థానికులు విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకే విమర్శలు



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ శ్రీశైలంయాదవ్

కుత్బుల్లాపూర్: కొంపల్లి మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధిని ఓర్వలేకను ప్రతిపక్షాలు ఆరోపణలకు దిగుతున్నాయని మున్సిపల్ ఛైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్ రాజకీయ లబ్ధి కోసమే ఆరోపణలు చేస్తున్నారని, ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజుల సహకారంతో కోట్లాది రూపాయల నిధులతో కొంపల్లి మున్సిపల్ పరిధిలో అబివృద్ధి పనులు చేపట్టామన్నారు. మంచినీటి ట్యాంకులతో పాటు ఇంటింటికి తాగునీరు అందించిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనన్నారు.

విదేశాల్లో 20 వేల మంది ఎంఎల్‌ఆర్‌ఐటీ విద్యార్థులు

దుండిగల్: ఇప్పటి వరకు తమ కళాశాలలో విద్యను అభ్యసించిన 20 వేలకు మంది మంది విద్యార్థులు దేశ, విదేశాల్లో స్థిరపడి ఉద్యోగాలు చేస్తున్నారని ఎంఎల్‌ఆర్‌ఐటీ కళాశాల కార్యదర్శి మర్రి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. నగరంలోని రాడిసన్ హోటల్‌లో శనివారం ఎంఎల్‌ఆర్‌ఐటి విద్యా సంస్థలు ఇండస్ట్రీ రిక్రూటర్‌లకు థ్యాంక్స్ గివింగ్ డే ని నిర్వహించింది. ఈ సందర్బంగా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఎంఎల్‌ఆర్‌ఐటి సంస్థ 18 సంవత్సరాల ప్రయాణంలో ఎంతో మంది పరిశ్రమల సహకారంతో అనేక మైలు రాళ్లను సాధించిదన్నారు. 2022-23 విద్యా సంవత్సరంలోనే వెయ్యి మంది విద్యార్థులు బహుళజాతి సంస్థల్లో ఉద్యోగాలు పొందారని, ముగ్గురు విద్యార్థులు సంవత్సరానికి రూ.58 లక్షల ప్యాకేజీని తీసుకుంటున్నారన్నారు.
స్కోప్ (స్కూల్ ఆఫ్ ప్రోగ్రామింగ్ అండ్ ఎక్సలెన్స్) ద్వారా విద్యార్థులకు కోర్ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌లపై శిక్షణ ఇవ్వడంతో పాటు ప్లేస్‌మెంట్‌లను కల్పించడంలో ఎంతో కృషి చేస్తున్నాయన్నారు. థ్యాంక్స్ గివింగ్ డే ద్వారా ఇంత ఈవెంట్‌ను నిర్వహించడంతోపాటు పరిశ్రమ నిపుణులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చినందుకు టీమ్ ట్రెనింగ్, ప్లేస్‌మెంట్‌లను ఆయన అభినందించారు.

600 మందికి కంటి పరీక్షలు



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న సోలీస్ ఐ కేర్ ఆస్పత్రి సిబ్బంది

నిజాంపేట్: బాచుపల్లిలోని వీఎన్‌ఆర్ విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (వీఎన్‌ఆర్ విజేఐఇటీ) కళాశాలలో శనివారం సోలీస్ ఐకేర్ ఆస్పత్రి, క్లోవ్ డెంటల్ ఆస్పత్రుల సౌజన్యంతో విద్యార్థులు, టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్‌కు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్బంగా కంటి పరీక్షలతో, పంటి పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేవారు. సుమారు 600 మంది ఈ శిబిరంలో పరీక్షలు చేయించుకోగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీడీ నాయుడు మాట్లాడుతూ తమ సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ శిబిరంలో డాక్టర్ పద్మశాయి, డాక్టర్ చెన్నకేశవరావు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాలా.. 'కేబుల్' స్తంభాలా..?



విద్యుత్ స్తంభానికి కుప్పలు తెప్పలుగా చుట్టిన కేబుల్ వైర్లు..

రంగారెడ్డినగర్: విద్యుత్ సరఫరాకు ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలను ప్రైవేట్ కేబుల్, సెల్‌ఫోన్ ఆపరేటర్లు తమ సొంత జాగీరుగా వాడుకుంటున్నారు. ఇష్టానుసారంగా వందల కొలది కేబుళ్లను స్తంభాలను చుట్టడంతో వాటి బరువుకు స్తంభాలు నెలకొరిగే ప్రమాదం పొంచి ఉంది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు విద్యుత్ స్తంభాలు వాటికి చుట్టిన కేబుల్ వైర్లతో పిచ్చుక గూళ్లను తలపిస్తున్నాయి. చింతల్ మార్కెట్‌రోడ్డులోని హ్యాపీ చిల్డ్రన్స్ ఆస్పత్రి సమీపంలో ఓ విద్యుత్ స్తంభానికి వందలాది వైర్లను ఏర్పాటు చేశారు. కేబుల్ వైర్ల బరువుకు స్తంభాలు కుంగిపోయే ప్రమాదం పొంచి ఉంది. అదే విధంగా కొన్ని ప్రాంతాల్లో కేబుల్ వైర్లు కిందకు జారి వాహనదారుల మెడలకు చుట్టుకునే ఆకవాశముందని, ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు స్తంభాలకు చుట్టిన కేబుళ్లను తొలగించి సదరు సంస్థలపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

వర్షం తగ్గినా..వరద తగ్గలే..!



జీడిమెట్ల పైపులైన్ రోడ్డులో ఓ ఇంట్లో చేరిన వర్షపు నీటిని మోటార్‌తో బయటకు తోడుతున్న దృశ్యం

సుభాష్‌నగర్: వర్షం తగ్గినా వరదనీటితో ప్రజలకు ఇబ్బందులు తొలగిపోలేదు.. ఇటీవల కురిసిన వర్షాలకు కొంపల్లి- బాదురుపల్లి ప్రధాన రోడ్డులోని సెయింట్ మార్టిన్స్ ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఫాక్‌సాగర్‌కు వెళ్లే నాలా నుండి భారీగా చేపలు వచ్చి చేరుతున్నాయి. దీంతో చేపలు పట్టడానికి స్థానికులు పోటీ పడుతున్నారు. అదే విధంగా పలు లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లల్లోకి చేరిన వరదనీటిని మోటార్ల సహాయంతో బయటకు తోడే పనిలో ప్రజలు నిమగ్నమయ్యారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం

కుత్బుల్లాపూర్: కుల మతాలకతీతంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో మొహరం పండుగ నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే కుత్బుల్లాపూర్ పాటిగడ్డలో అంతటి ప్రవీణ్‌గౌడ్ ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్ళ మధ్య ఉత్సవాలు నిర్వహించారు. కొంపల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఊరేగింపు నిర్వహించారు. దుండిగల్, నిజాంపేట్, గాజులరామారం ప్రాంతాల్లో ఈ ఉత్సవాలు కొనసాగాయి.



మొహరం ఉత్సవాల్లో పాల్గొన్న సాంటి రెడ్డి పున్నారెడ్డి తదితరులు



మగ్దూమ్‌నగర్‌లో..



కొంపల్లిలో ప్రవీణ్‌గౌడ్ ఆధ్వర్యంలో



నిజాంపేట్ రాజీవ్‌గృహకల్పలో ..



షాపూర్‌నగర్‌లో..